విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 15, మార్చి 2023

సర్పంచుకు పరామర్శ

విశాలాంధ్ర-ఉరవకొండ: నియోజకవర్గం కూడేరు మండలం గొట్కూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా గాయపడి బెంగళూరులోని ఆస్టర్ హస్పెటల్ లో చికిత్స పొందుతున్నాడు. దింతో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రమణ తదితరులు మంగళవారం బెంగళూరుకు వెళ్లి సర్పంచును వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. అనంతరం డా. సంతోష్ తో విశ్వేశ్వరరెడ్డి మాట్లాడారు. త్వరగా కోలుకునేందుకు మెరుగైన వైద్యసేవలందించాలని డాక్టర్ ను కోరారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-ఉరవకొండ: నేటి నుంచి జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ మమత తెలిపారు. మూడు సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కళాశాల పేర్కొన్నారు.ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరిడెంట్ గా ఎన్.మమత పర్యవేక్షిస్తారని ఈ సెంటర్లో అత్యధికంగా 301 మంది విద్యార్థిని,విద్యార్థులు హాజరవుతారని తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల చీఫ్ సూపరిడెంట్ గా ఇమ్మానియేల్ పర్యవేక్షిస్తారని,ఈ సెంటర్లో 220 మంది విద్యార్తిని, విద్యార్థులు హాజరవుతారని మరియు మండల పరిధిలోని చిన్న ముష్టూర్ గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాల చీఫ్ సూపరిడెంట్ గా ప్రసన్నకుమారి పర్యవేక్షణలో 220 మంది విద్యార్థిని,విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు పరీక్షలు రాయడానికి వస్తున్న విద్యార్థిని,విద్యార్థులు ఉదయం 8:30 లోపు పరీక్షలు రాసే కేంద్రానికి చేరుకోవాలని ముఖ్యంగా సెల్ ఫోన్లు, కాలిక్యులేటర్,ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష హాలులోకి తీసుకురాకూడదని సూచించారు.పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని,ఎవరైనా మాల్ ప్రాక్టీస్కు పాల్పడితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్టీసీని లాభాల బాటలో నడిపిద్దాం

విశాలాంధ్ర-ఉరవకొండ : ఆర్టీసీని లాబాల బాటలో నడిపిద్దామని అందుకు ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అనంతపురం రీజినల్ మేనేజర్ సుమంత్ ఆదోని పేర్కొన్నారు.ఉరవకొండ ఆర్టిసి డిపోను రీజనల్ మేనేజర్ మంగళవారం ఆకస్మికంగా తనికి చేశారు.ఈ తనిఖీలో భాగంగా డిపో మేనేజర్ బాలాజీ దయాల్ తో కలసి బస్సు స్టేషన్ పరిసరాలతో పాటు గ్యారేజ్ లో ఉన్న అన్ని విభాగాల సెక్షన్లను,కార్గో పార్సిల్ లను తనిఖీ చేశారు.అనంతరం డిపో పరిధిలోని అన్ని విభాగాల సిబ్బందిని సమావేశపరిచి ఉరవకొండ డిపో యొక్క అభివృద్ధి విధానాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్టీసీ లాభాల బాటలో పయనించాలంటే కాలానుగుణంగా తీసుకోవలసిన మార్పులను కూడా దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు వారి పరిధిలో శక్తి వంచన లేకుండా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వీరబ్బాయి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వీరబ్బాయి అధ్యక్షతన మరియు జడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సాయిరాం వారి ఆధ్వర్యంలో స్థానిక కె .ఎస్. ఆర్ జూనియర్ కళాశాలలో స్థానిక విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందించి నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులవ్వాలని పేర్కొన్నారు. డి ఎం అండ్ హెచ్ ఒ డా.వీరబ్బాయ్ మాట్లాడుతూ... విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని భోజనానికి ముందు, మరియు మల మూత్ర విసర్జన తరువాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలన్నారు. మంగళవారం కళాశాలకు హాజరవని పిల్లలకు మార్చి 18వ తేదీన జరిగే మాప్ అప్ రోజున వేస్తారని పేర్కొన్నారు. మాత్ర తీసుకున్న తర్వాత వికారం కొద్దిగా కడుపునొప్పి, వాంతులు విరోచనాలు, నీరసం వంటివి కలిగే అవకాశం ఉందని అట్టివారికి నులి పురుగుల సంక్రమణ ఉన్నట్టుగా గ్రహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె. భాస్కర్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎం . సాయి రామ్ డి ఈ ఒ , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. గంగాధర్ రెడ్డి, వనజాక్షి , కిరణ్మయి హెడ్ మాస్టర్, డా.నారాయణ స్వామి, పి ఒ - ఎన్ సి డి , ఆర్ బి ఎస్ కె మేనేజర్ రజిత, లోకేశ్వర్ రెడ్డి, డా. తేజస్విని, వెంకట రమణ నాయక్, వెంకట స్వామి ఎం ఈ ఒ,డిప్యూటీ డెమో త్యాగరాజు, వేణు, కిరణ్ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ పై మంగళవారం వైద్యాధికారి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. భోజనం సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. నులిపురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు డి వార్మింగ్ మాత్రలు పంపిణీ చేశారు. అలాగే బొమ్మన హాల్ ప్రవేట్ ప్రతిభ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ పై అవగాహన కల్పించి డి వార్మింగ్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఎం పి హెచ్ ఎస్ రుక్మిణి, హెల్త్ సూపర్వైజర్ యుగంధర్, ఎం పి హెచ్ ఎ నాగేంద్ర కుమార్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

రాప్తాడు: మండల వ్యాప్తంగా ఉన్న చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా నులిపురుగుల నివారణ మందును పంపిణీ చేస్తున్నామని ఎంపీడీఓ సాల్మన్ అన్నారు. జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా రాప్తాడు అంగన్వాడీ రెండో కేంద్రంలో మంగళవారం చిన్నారులకు డాక్టర్ శ్రావణి, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నర్సింహులుతో కలిసి నులిపురుగుల (ఆల్బెండజోల్) మందును వేశారు. చిన్నా రుల్లో అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న నులిపురుగులను నివా రించి ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి చిన్నారికి ఆల్బెండజోల్ మాత్రను తప్పక వేయించాలని వైద్య సిబ్బందికి సూచించారు. 1 నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా, ఆరేళ్ల నిండి 19 ఏళ్ల వయస్సు గల వారికి పాఠశాలలు, కళాశాలలో మందును పంపిణీ చేయాలని ఆదేశించారు. 1 నుంచి 2 సంవత్సరాల చిన్నారులకు 200 మి.గ్రా(సగం)మాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల వయస్సు వారికి 400 మి.గ్రా మాత్ర ఒక్కొక్కటి చొప్పున పంపిణీ చేసి వినియోగించేలా పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లీలావతి, ఆశా కార్యకర్త చంద్రకళ, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.

బొమ్మనహాల్: మండలంలోని కొత్తూరు, కానాపురం, ఏ లంజి గ్రామంలోజాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం సందర్భంగా డాక్టర్ గీత భార్గవి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మంగళవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న(1 -19 సం) పిల్లలందరికీ , అలబెండ జోల్ మాత్ర లు తినిపించడం జరిగింది. పాదరక్షలు లేకుండా భహిరంగ మలవిసర్జనకు వెళ్ళినప్పుడు ,శుభ్రం చేయని కూరగాయలు తిన్నప్పుడు, వ్యక్తిగతంగా చేతులు శుభ్రం చేయకుండా ఆహారం తిన్నప్పుడు నులిపురుగులు శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఈ నులిపురుగులు కడుపులో ప్రెగులకు అంటుకొని రక్తంలోని హీమోగ్లోబిన్ పదార్థాన్ని తినడం వల్ల రక్తహీనత జబ్బు వస్తుందని, పలితంగా వ్యక్తి నీరసించి అనేఖ వ్యాధులు దరి చేరతాయనీ తెలియజేయడం జరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, శానిటరీ లెట్రిన్స్ వాడాలని పోస్తికాహారం తినాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త వెంకట రమణ, ఉపాధ్యాయులు చంద్రశేఖర్,ఉమ,గిరిజమ్మ, ఆశ లు నాగమణి,గిరిజ పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని బీటీ ప్రాజెక్ట్ లో వుండు కస్తూరి బా పాఠశాలలో మంగళవారం డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ భోజన సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, నులిపురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై విద్యార్థులకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగమణి, సి హెచ్ ఓ మురళీధర్, అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్: మండలములోని మడేనహల్లి గ్రామ పంచాయతీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని వైద్యాధికారి శ్రవణ్ కుమార్, ఈ.ఓ.ఆర్.డి. బలరాంరావు, వైద్యాధికారిణి , యం.పి.హెచ్.ఈ.ఓ. రాజశేఖరరెడ్డి, సూపర్ వైజర్ శాంతమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ప్రధానోపాధ్యాయులు రజియా బేగం మరియు గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల మధ్య నున్న పిల్లలు తప్పకుండా అల్బెన్డజోల్ మాత్రలు తప్పక వేసుకోవాలని తద్వారా రక్తహీనత నుండి కాపాడుకొని, మంచి ఆరోగ్యవంతులుగా భావి జీవితం గడపాలని తెలియజేశారు.

తాడిపత్రి: పెద్దపప్పూరు మండలం అమ్మల దిన్నె గ్రామం జడ్పీ హైస్కూల్ నందు మంగళ వారం జాతీయ నులిపురుగుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్-19 భద్రతా మార్గదర్శకాలను అనుసరించి కళాశాల ఉపాధ్యాయులు, ఆశా ,ఆరోగ్య కార్యకర్తలు అందరూ కూడా నులిపురుగుల నిర్మూలాకు అల్బెన్డజోల్ ను 1 నుండి 19 సం. వయస్సు గల పిల్లలు, కిశోర బాల బాలికలకు ఇవ్వాలని సూచించారు.ఈ మాత్రలు మధ్యాహ్నం భోజనం తర్వాత 1 నుండి 2 సం. వరకు సగం మాత్రను , 2నుండి 19 సం. పిల్లలకు ఒక అల్బెన్డజోల్ మాత్ర 400ఎంజీ చప్పరించి, నమిలి మింగాలి తరువాత నీరు త్రాగాలని చెప్పారు. అనంతరం డాక్టర్ కళ్యాణ్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థు లకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా, ఆరోగ్య , సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

విడపనకల్లు: మండల కేంద్రంలోను కొట్టల పల్లి ప్రాథమిక పాఠశాల నందు మరియు గడేకల్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలోనూ, అంగన్వాడి కేంద్రాలలోనూ విద్యార్థులకు విడపనకలు ఎంపీపీ కరణం పుష్పావతి భీంరెడ్డి, డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉంటేనే, అనుకున్న లక్ష్యాలను చేరుకోగలరని, ఆఉద్దేశ్యంతోనే విద్యతో పాటు ఆరోగ్యానికి కూడా మన జగనన్న ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని, నులిపురుగులుమట్టిలో ఆడుకునే పిల్లలపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి అని. చేతులను శుభ్రంగా కడుక్కోకపోవడం, మట్టిలో చేతులుపెట్టి అలాగే భోజనం చేయడం ద్వారా ఈ పరాన్నజీవులు కడుపులోకి చేరతాయి అని, ఆల్బెండజోల్ మాత్రలు ప్రతి 6నెలలకు ఒకసారి ఇవ్వడం జరుగుతుందని, ఈ మాత్రలు వాడటం వల్ల కడుపులోని నులిపురుగులు తగ్గిపోతాయి. వీటిని నిర్మూలించడం వల్ల రక్తహీనతను నియంత్రణలోకి వస్తుంది. పోషకాహార అవసరాన్ని మెరుగుపరుస్తుంది. వ్యాధి నిరోధకత శక్తి, ఏకాగ్రత, నేర్చుకోగల సామర్థ్యం పెరుగి, పని సామర్థ్యం కూడా పెరుగుతుంది అని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడేకల్ హెడ్మాస్టర్ నారాయణరెడ్డి, విడపనకల్ ప్రధానో పాధ్యాయురాలు, వైద్య సిబ్బంది ఫర్హాన్, సుగుణ, శర్మాస్ వలి, మాధవరెడ్డి, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర-గుంతకల్లు : నూతనంగా జిల్లా వాల్మీకి సాధికార కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన తలారి మస్తానప్పకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ క్యాంపు కార్యాలయంలో ఆయనకు టిడిపి నాయకులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణ రెడ్డి, జింకల జగన్నాథ్,గిడ్డయ్య, ఫజులు, కసాపురం సర్పంచు అభ్యర్థి ఎస్ .రంజాన్,ఎస్ స్సి సెల్ నియోజికవర్గం కార్యదర్శి చికెన్ జగన్,నల్లదాసరపల్లి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టండి

విశాలాంధ్ర-ఉరవకొండ: 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం ద్వారా మంజూరైన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పిటిసి ఏసీ పార్వతమ్మ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. మంగళవారం ఉరవకొండ పట్టణంలోని 1 వ వార్డులో జరుగుతున్న డ్రైనేజి నిర్మాణం పనులను వారు పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో ఉరవకొండ పటంలో కొట్లాది రూపాయల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కో అప్షన్ సభ్యులు పామిడి సలీమ్, పార్టీ పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు బసవరాజు,జేసిఎస్ పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్,1 వ వార్డు సభ్యులు శర్మస్,పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు మొమిన్ జిలాన్, సచివాలయ కన్వీనర్లు పామిడి షాహిదా, మద్దికెర అన్వర్, కొత్తపల్లి చంద్ర, వైస్సార్సీపీ నాయకులు పామిడి తయ్యబ్, యూసుఫ్,బాలాజీ పాల్గొన్నారు.

కుర్లపల్లయ్య ఊరేగింపు

విశాలాంధ్ర-రాప్తాడు: మండల కేంద్రమైన రాప్తాడులో ధర్మపురి కుర్లపల్లయ్య స్వామిని కురుబ కులానికి చెందిన పామల్ల వంశస్థులు మంగళవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా కన్నుల పండువగ ఊరేగించారు. రాప్తాడుకు చెందిన పామల్ల కొండప్ప, పామల్ల సరస్వతి ఆధ్వర్యంలో వారి ఇలవేల్పు అయిన కుర్ల పల్లయ్య స్వామిని సత్య సాయి జిల్లాలోని ధర్మవరం రూరల్ మండలం ధర్మపురి గ్రామంలో వెలిసిన స్వామిని సోమవారం సాయంత్రం కాపులు రాప్తాడుకు తీసుకొచ్చి పామాళ్ళ వంశస్థులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని రాప్తాడు తీసుకొని రావడంతో కాపులు ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ రోజు రాత్రంతా గ్రామంలో భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఊరేగించారు. అదేవిధంగా బుధవారం సాయంత్రం కూడా గ్రామంలో కాపులు భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఊరేగింపు వేడుకలను తిలకించేందుకు మండలం నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

బి.ఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదల



విశాలాంధ్ర - జెఎన్టియుఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో ఫిబ్రవరి 2023 లో నిర్వహించిన బీ.ఫార్మసీ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్19) సప్లిమెంటరీ , బీ.ఫార్మసీ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్15) సప్లిమెంటరీ పరీక్ష పలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యు యేషన్ ఆచార్య ఇ. కేశవరెడ్డి , కంట్రోలర్ ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా పలితాల కోసం జెఎన్టియు వెబ్సైట్ లో తెలుసుకోవచ్చు అన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం

విశాలాంధ్ర-రొళ్ల: సత్యసాయి జిల్లా రొళ్ల మండలంలోని ఆర్.వద్రహట్టి గ్రామంలో ఆర్డిటి ఆధ్వర్యంలో మంగళవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ సమాజంలో ప్రజలు పురుషులతో పాటు మహిళలను సమానంగా చూడాలన్నారు. మహిళలు విద్య, వైద్యా, సామాజికంగా, ఆర్థికంగా మహిళలు సాధికారత సాధించాలని, ఆడపిల్లలను అన్ని రంగాలలో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఆడపిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకురావాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ముఖ్యంగా బాలికలను ఉన్నత చదువులు చదివించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ఆలా కాకుండా మధ్యలోనే చదువు మానిపించి బాల్య వివాహాలు చేస్తున్నారని, బాలురులతో పాటు బాలికలను చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆట పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఆర్డిటి ఆర్డి మల్లికార్జున చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎటియల్ సుబ్బారావు, సిఓ నాగమణి, గ్రామ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కరావులపల్లి తండా వద్ద విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

30న ఎద్దుల బండ్ల పోటీలు

సునీత శంకర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో 28, 29, 30 నవమి వేడుకలు

మొదటి విజేతకు 90 వేల నగదు బహుమతి

విశాలాంధ్ర-గోరంట్ల: సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని కరావులపల్లి తండా వద్ద ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహిస్తున్న రామనవమి వేడుకలు సందర్భంగా దాదాపు 60 లక్షలకు పైగా సొంత నిధులతో పారిశ్రామికవేత్త, కరావులపల్లి తండావాసి సునీత రాణి, శంకర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈశ్వరుని విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మంగళవారం జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు మూడు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హెూమాలు, ఎద్దుల బండ్ల పోటీలు, జిల్లాలోని ఎస్టీ ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమాలు, నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎద్దుల బండ్ల పోటీలలో గెలుపొందిన మొదటి విజేతకు 90 వేల నగదు బహుమతి, రెండవ బహుమతి 70 వేలు, మూడవ బహుమతి 60 వేలు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఎద్దుల బండ్ల పోటీలలో పాల్గొనే దలచిన బండ్ల యజమానులు అడ్వకేట్ తిప్పనాయక్ ఫోన్ నెంబర్:- 9440848975 నంబర్ కు రూ 500 చెల్లించి, పేరు నమోదు చేసుకుని, రసీదు పొందాలన్నారు. మూడు రోజులపాటు పెద్ద ఎత్తున జరిగే విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం ప్రత్యేక పూజ కార్యక్రమాలకు ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావాలని దేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు. అలాగే ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొనేందుకు శ్రీ సత్యసాయి సెంటర్ ట్రస్ట్ ఆర్ జే రత్నాకర్, జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్, జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ తదితర జిల్లా అధికారులు ఎమ్మెల్యేలు, ఎంపీలను ఇతర అధికారులను ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ ముసలి రెడ్డి, నరసిరెడ్డి, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, సర్పంచ్ రమా రంగనాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ నాయక్, అడ్వకేట్ తిప్పా నాయక్, రిటైర్డ్ ఉపాధ్యాయులు నాగే నాయక్, రమేష్ నాయక్, బాబూ నాయక్, ఎంపీటీసీ గనే నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర-గోరంట్ల: జనసేన పార్టీ ఆవిర్భవించి నేటికి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని 10వ సంవత్సరం లోకి అడుగు పెడుతున్న సందర్భంగా నేడు పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలో జిల్లా కార్యదర్శి సురేష్, మండల అధ్యక్షుడు సంతోష్, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యుడు పొగతోట వెంకటేష్ ల ఆధ్వర్యంలో చింతమను పల్లి వద్ద గల మంజులమ్మ వృద్ధ ఆశ్రమం నందు పాలు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఆశ్రమం లోని వృద్ధులతో కలసి కేక్ కటింగ్ చేపించడం జరిగింది. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం బడుగు బలహీన వర్గాల కోసం జనసేన పార్టీ ని స్థాపించిన పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఎన్నో సమస్యలకి పరిష్కారం చూపుతూ ప్రజల అభిమానాన్ని పొందుతూ రాష్ట్రంలో జనసేన బలమైన శక్తి గా అవతరించారు. కౌలు రైతుల కోసం కోట్ల రూపాయల తన సొంత డబ్బు కర్చుపెడుతున్నాడు. అతి త్వరలో వారాహి యాత్ర ప్రారంభించి రాష్ట్రం అంతటా తిరిగి వారి బాధలో తెలుసుకొని రానున్న 2024 ఎన్నికల్లో కచ్చితంగా అధికారం చేపడుతము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ ఐటి కో ఆర్డినేటర్ యోగనందరెడ్డి, మండల నాయకులు నాగేష్, రాఘవేంద్ర, తిరుపాల్, శ్రీనివాసులు, నరేష్, రంగనాథ్, మునింద్ర, నరేంద్ర, పురుషోత్తం, వెంకటరమణ, రాజు, శ్రీకాంత్, రాజేంద్ర పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని దర్గా పొన్నూరు గ్రామంలో గత ఏడాది నవంబర్ రెండవ తేదీన విద్యుత్ ప్రమాదంలో మహిళా వ్యవసాయ కూలీ సుంకమ్మ (48) చికిత్స పొంది ఒక కాలు తీసి వేశారు. అవి పూర్తిగా నయం కాకపోవడంతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత ఏడాది నవంబర్ రెండవ తేదీన విద్యుత్ ప్రమాదంలో నలుగురు కూలీలు అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరు గాయపడ్డారు. లక్ష్మి అనే మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. సుంకమ్మ అనే మహిళకు బళ్ళారి విమ్స్ ఆస్పత్రిలో పూర్తిగా ఒక కాలు తీసివేయడంతో పూర్తిగా ఇంట్లోనే చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలకు భర్త బొజ్జప్ప, నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

విశాలాంధ్ర-లేపాక్షి: మండల కేంద్రంలోని ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం మానవ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు పరిశీలించారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందుతున్న వసతులు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉన్నాయా లేదా అనే వాటిపై ఆరా తీయడం జరిగింది. మధ్యాహ్న భోజనం నాణ్యంగానే ఉందని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలోమానవ హక్కుల డివిజన్ చైర్మన్ నందకుమార్, డివిజన్ వర్కింగ్ చైర్మన్ శంకరప్ప, లేపాక్షి వర్కింగ్ చైర్మన్ నాగరాజు ఉన్నారు.

ముంపుకు గురైన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలోని చెరువు నీటితో మునిగి నష్ట పోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సామకోటి ఆదినారాయణ తెలిపారు. మంగళవారం చెరువు కింద ముంపుకు గురై నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానకంపల్లి, పెద్ద కమ్మవారి పల్లి, బుక్కపట్నం గ్రామాలకు చెందిన రైతులు భూముల్లోకి చెరువు నీరు చేరి తీవ్రంగా నష్టపోయారని హంద్రీనీవా కాలువ ద్వారా ప్రతి సంవత్సరం చెరువు నింపుతుండడంతో రైతులు రెండు మూడు సంవత్సరాలుగా పంటలు పండించుకోలేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని, వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులకు తమ భూములు చెరువు నీటితో మునిగిపోవడంతో పంటలు పండించుకోవాలని స్థితిలో ఉన్నారని, ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రైతుల భూములు ముంపుకు గురి కాకుండా చర్యలు చేపట్టి ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులను ఆదుకొని నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సయ్యద్ బాషా, తెలుగు యువత నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సుధీర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాయి ప్రసాద్, విజయ్ కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

పరీక్షలకు సర్వం సిద్ధం



విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మార్చి 15వ తేదీ నుండి 29 వరకు పరీక్షలు జరుగుతాయని, ఈ పరీ క్షలకు 249 మంది విద్యార్థిని, విద్యార్థులు వివిధ కాలేజీల నుండి హాజరవుతున్నారని, పరీక్షలకు విద్యార్థులు ఉదయం 8:30 గంటలకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, వెంకటరమణ తెలిపారు.

ఘనంగా ఆంతర్జాతీయ మహిళ దినోత్సవం

విశాలాంధ్ర - అగళి : త్రివేణి మండల సమాఖ్యా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను జరుపుకొన్నారు. మండల సమైఖ్య సభ్యులు స్థానిక ఇందిరక్రాంతి పథకం కార్యాలయం నుంచి బస్ స్టాండ్ వరకు పురవిధులగుండా ర్యాలీ గా వెళ్లి బస్ స్టాండ్ లో మానవహారం గా నిలబడి పలు నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఎపిఎం సురేష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈసందర్భంగా ఉత్తమ కనపరచిన నలుగురు విఓఏలు, నలుగురు డేస్ లీడర్స్ అకౌంటెంట్ అటెండర్ లకుఘనంగా సన్మానించారు. గ్రామసంఘం లీడర్లు, విఓఎ లు, సీసీలు, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

98 శాతం ఈకేవైసీ పూర్తి

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండలంలో 2022 -23 రబి సీజన్లో 2651.4 ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు చేసి రైతుల ఈకేవైసి 98 శాతం పూర్తి చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి వంశీకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ఆర్బికేల వద్ద ఈ-క్రాప్ ముసాయిదా జాబితా పెట్టడం జరిగినది. సామాజిక తనిఖీలలో భాగంగా మండల వ్యాప్తంగా ఆర్బికేలో గ్రామా సభలు కూడా నిర్వహించబడతాయి. ఈ రబి 2022 -23 సీజన్ సవరణ కొరకు ఇది ఆఖరి అవకాశం. జాబితా ప్రదర్శన తర్వాత ఎటువంటి మార్పులు చేర్పులు చేయబడవు అని తెలిపారు.

దివ్యాంగుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని కోడికొండ చెక్ పోస్ట్ లో ఎక్స్ చేంజ్ కార్యాలయం సమీపం లో మంగళవారం సమర్తనం వికలాంగుల ట్రస్ట్ కి సంబందించిన వసతి గృహంలో గోపాల్ కృష్ణ(30) ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాసులు తెలిపిన వివరాలు ఈడిగ నరసింహులు, నారనాగేపల్లి గ్రామం, రొద్దం మండలం వాసి అయిన గోపాలకృష్ణ వికలాంగుడు అనే అతనికి సరిగా కండ్లు కనిపించవు మరియు సరిగా వినబడదు. ఇతను 2 నెలల కిందట సమర్తనం వికలాంగుల ట్రస్టో మూడు నెలల కోర్సు నేర్చుకోవడానికి వచ్చి, ఈ మధ్యకాలంలో తనకు చూపు మరింత మంద మందగించిందని బాధపడుతూ మనస్థాపానికి గురై ఈరోజు ఉదయం బాత్రూంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్టు అతని తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అంగన్వాడీ ఆయా మృతి

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి : మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో ఆయా గా విధులు నిర్వహిస్తున్న ఎరికల సాలమ్మ(53) అనారోగ్యంతో సోమవారం కన్నుమూశారు. మృతురాలి కుమారుడు ఎరికల శంకర్ తెలిపిన వివరాల మేరకు చెన్నేకొత్తపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణములో ఉంటున్న ఒకటవ అంగన్వాడి కేంద్రంలో అయగా విధులు నిర్వహిస్తున్న సాలమ్మ గత కొన్ని రోజుల నుండి టైఫాయిడ్తోబాధపడుతూ ఉండేది. గత వారం రోజుల నుండి అనంతపురంలోని ఓ ప్రవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించడం జరిగిందన్నారు. ఆదివారం ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ చేయటంతో ఇంటికి తీసుకురావడం జరిగిందన్నారు. సోమవారం స్వగృహంలో టైఫాయిడ్ జ్వరం కారణంగా మృతి చెందినట్లు ఆయన తెలిపారు.

పుస్తకాలు అందుబాటులో ఉంచండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పాఠకులకు అన్ని పుస్తకాలు గ్రంథాలయంలో ఉంచాలని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు ఆకస్మికంగా పట్టణ ములోని బాబు జగ్జీవన్ రామ్ నగర్లో

గల ప్రధాన పౌర శాఖ గంథాలయంలోని వలు రికార్డులనుపరిశీలించారు. పాఠకుల సభ్యత్వము అధికంగా చేయాలని సూచించారు. అనంతరం గ్రంథాలయ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి, సిబ్బంది సత్యనారాయణ, రమణా నాయక్ పాల్గొన్నారు.

చాంద్ బాషాకు ఇంటర్ నేషనల్ గ్లోరి అవార్డు

విశాలాంధ్ర-పెనుకొండ: సాహితీ, సామాజిక రంగాల్లో గత 15 సంవత్సరాల నుంచి జాబిలి చాంద్ బాషా చేసిన కృషిని గుర్తించి కడవ మనం ఫౌండేషన్ ఛైర్మెన్ చక్రవర్తి ఇంటర్ నేషనల్ గ్లోరి అవార్డుతో సోమవారం అంతర్జాల వేదిక ద్వారా జరిగిన సెమినార్ లో సత్కరించారు. అనంత సాహిత్య అకాడమి, సత్యసాయి జిల్లారచయితల సంఘం, వేకువ సేవా సంస్థ తదిర స్వచ్ఛంద సంస్థలలో క్రియాశీలంగా బాధ్యతలు నిర్వహిస్తూ, అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న జాబిలి చయితగా, వ్యాఖ్యాతగా, కవిగా, గాయకుడిగా, సామాజిక సేవా కార్యకర్తగా పనిచేస్తున్న జాబిలి ఇది వరకే 250 కి పైగా అనేక పురస్కారాలు పలుసత్కారాలు పొందారు. జాబిలి సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ ఇంటర్ నేషనల్ గ్లోరి అవార్డును జాబిలి చాంద్ బాషాకు అందజేసారు.

ఆలయ నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేస్తాం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని చెలిమి ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణమును త్వరితగతిన పూర్తి చేస్తామని ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, లక్ష్మీ నాథ్, డీఎన్. సుందరే సన్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మాట్లాడుతూ 13వ తేదీన ఆలయ శంకుస్థాపన ప్రత్యేక పూజారి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. గౌరవాధ్యక్షులు వేణుగోపాలు, పార్థసారథి, వెంకటేశులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో వేధిస్తున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-బుక్కపట్నం: ప్రేమ పేరుతో అమ్మాయిల పట్ల అసభ్యంగా వ్యవహరిస్తూ ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్న విశాఖపట్నం ప్రాంతానికి చెందిన చంద్రమౌళి అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై నరసింహుడు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన ఒక యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుట్టపర్తి డిఎస్పి యశ్వంత్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టగా నిందితుడు వివాహం చేసుకొని కూడా చదువుకున్న అమ్మాయిలని లక్ష్యంగా పెట్టుకొని వారికి తెలియకుండా ఫోటోలతో మార్ఫింగ్ చేస్తూ న్యూడ్ గా చిత్రీకరిస్తూ అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేసేవాడని గత కొన్ని సంవత్సరాలుగా నిందితుడు వైజాగ్, హైదరాబాద్ ప్రాంతాల్లో ఉంటూ ప్రేమ పేరుతో మోసాలకు పాల్పడుతూ అమ్మాయిలను బెదిరిస్తూ, అమ్మాయిల కుటుంబ సభ్యులకు ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ బెదిరించేవాడని తెలిపారు. బాధిత యువతి ఫిర్యాదు మేరకు టీములుగా ఏర్పడి మామిళ్ళకుంట క్రాస్ వద్ద అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

పుట్టగొడుగుల్లా పుట్టకొస్తున్న ఆక్రమ కట్టడాలు

ప్రభుత్వ ఆదాయానికి గండి

పట్టించుకోని అధికారులు

55 సెంట్లలో అక్రమ నిర్మాణాలు

విశాలంధ్ర-నల్లచెరువు రూరల్: మండలంలో అక్రమ కట్టడాలు పుట్ట గొడుగుల్లా పుట్టుకోస్తున్న అధికారులుకు నిమ్మకు నీరు ఎత్తనట్లు వ్యవహరిస్తున్న తీరు మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని అల్లుగుండు గ్రామంలో సర్వే నెంబర్ 213 లో దాదాపు 55 సెంట్లలో కొందరు వ్యక్తులు పంచాయితీ అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు నిర్మిస్తూ ప్రభుత్వ అదాయానికి గండి కొడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అనుమతులు తప్పనిసరి: కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి

పంచాయితీ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు నిర్మిచడం చట్ట వ్యతిరేకం. పంచాయతీ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

చర్యలు తీసుకుంటాం. ఈవోఆర్డీ దివాకర్ బాబు

అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు నిర్మిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు. ఇప్పటికే నోటుసులు అందించాం. సకాలంలో వారు స్పందించకుంటే చర్యలు తీసుకుంటాము

గోడిసిలపల్లి గ్రామ సర్పంచు తోడ్పాటు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: ప్రభుత్వ విప్,శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు గోడిసిలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గల బోయ శకుంతల ఇటీవల కాలంలో అనారోగ్య రీత్యా మృతి చెందడం జరి గింది. ఇందులో భాగంగా వైఎస్ఆర్ భీమా పథకం ద్వారా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రెండు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. ఆ నగదులో 25వేలు రూపాయలు వారి కుటుంబ రీత్యా ఇంటి ఖర్చుల కోసం తీసుకోగా మిగిలిన 1లక్ష 75 వేల రూపాయలుకు తోడుగా గోడిసిలపల్లి గ్రామ సర్పంచ్ వారి సొంత ఖర్చులతో 25 వేల రూపాయలు తోడ్పాటు అందించారు. మంగళవారం వాటికీ 25వేల రూపాయలు జతచేసి ఫిక్సడ్ డిపాజిట్ చేసి మృతురాలు శకుంతల కూతురుకి తోడ్పాటు అందించారు. ఈ సందర్భంగా (జేసిఎస్) మండల సచివాలయల కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి మాట్లాడుతూ ఏ ఒక్క కుటుంబం బాధ పడకూడదనే లక్ష్యంతో వైయస్సార్ బీమా పథకాన్ని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చారన్నారు. సంపాదించే వ్యక్తిని కోల్పోతే ఏ ఒక్క నిరుపేద కుటుంబం ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వైసీపీ మండల కన్వీనర్ వన్నూరస్వామి, గ్రామ సర్పంచ్ రాళ్ళ రామలక్ష్మి, పూలకుర్తి వైస్సార్సీపీ నాయకులు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

గ్రామ సభను అడ్డుకున్న రైతులు, సీపీఐ, రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని కోడూరు సచివాలయం వద్ద మంగళవారం జరిగిన గ్రీన్ఫీల్డ్ హైవే బాధిత రైతుల గ్రామసభను రైతులు, సిపిఐ రైతు సంఘం నాయకులు గ్రామసభను అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ రైతులకు సరైన పరిహారం అందించాల,ని

ప్రస్తుతం ఉన్న ప్రైవేట్ మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అడ్డుకోవటం జరిగింది. గ్రీన్ ఫీల్డ్ హైవే జాతీయ రహదారి కోసం భూములు కోల్పోతున్న రైతులకు జాయింట్ కలెక్టర్, నేషనల్ హైవే అథారిటీ అధికారులు సమక్షంలో రైతుల అనుమానాలు నివృత్తి చేయాలని, బేసిక్ రేట్ల ప్రకారం రైతులకు పరిహారం చెల్లించాలను కోవటం సరైనది కాదు, దీంతో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అధికారుల ముందు ఆందోళన చేశారు. ముఖ్యంగా రహదారి మ్యాప్ పాత గెజిట్ ప్రకారం చేయకుండా బయోటెక్ అనే కంపెనీ అధినేత చెన్నారెడ్డికి అనుకూలంగా కొందరు అధికారులు వ్యవహరించి సామాన్య రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని రైతులు, రైతు సంఘం నాయకులు ఆరోపించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు, కృష్ణ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలచంద్ర, నాయకులు పక్రుద్దీన్, మారుతి రెడ్డి, నాగిరెడ్డి ,వెంకటేష్ రైతులు పాల్గొన్నారు.

సకాలంలో విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరపు విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ఈనెల 15వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, పరీక్షలకు విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని ఉమ్మడి జిల్లాల ఆర్ఐఓ.. సురేష్, జిల్లా డివిఈవో.. రఘునాథరెడ్డి మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటర్ పరీక్ష ఏర్పాటును కూడా జిల్లాలో పలుచోట్ల పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని వసతులు సర్వం సిద్ధం చేయడం జరిగిందని వారు తెలిపారు. ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సంజయ్ నగర్ లోని వాసవి జూనియర్ కళాశాల, గుట్ట కింద పల్లి లో గల ఏపీ మోడల్ స్కూల్ అండ్ కాలేజ్, సాయి నగర్ లోని సీతారామయ్య గర్ల్స్ కాలేజ్ లలో(మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలు) పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరపు విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష సమయం ఉంటుందన్నారు. విద్యార్థులందరూ కూడా పరీక్షా కేంద్రాలకు ఉదయం 8:30 గంటల లోపు చేరుకోవాలని తెలిపారు. పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా కూడా అనుమతించబడదని వారు తెలిపారు. చెన్నై కొత్తపల్లి, కనగానపల్లి విద్యార్థులకు ప్రత్యేక బస్సు సౌకర్యం కూడా కల్పించడం జరిగిందన్నారు. పరీక్షల్లో విద్యార్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్స్ పరికరాలు తీసుకొని పోకూడదని తెలిపారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాలలో ఇన్విజిలేటర్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు కూడా సెల్ ఫోన్లు తీసుకొని పోరాదని వారు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. కేవలం ప్రభుత్వం అనుమతించిన బేసిక్ సెల్ఫోన్ మాత్రమే చీఫ్ సూపర్డెంట్ వద్ద మాత్రమే ఉంటుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ పరీక్ష సమయంలో తమ, తమ పిల్లలకు చేదోడు, వాదోడుగా ఉంటూ, పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతం వచ్చే విధంగా ప్రోత్సహించాలని వారు తెలిపారు.

చిన్నారుల ఆరోగ్య శ్రేయస్సే ప్రధానం

కలెక్టర్ బసంత్ కుమార్

విశాలాంధ్ర-పుట్టపర్తి : విద్యార్థి దశ నుంచే ఆరోగ్య సూత్రాలు పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నెలకొల్పాలని, విద్యార్థుల ఆరోగ్యమే శ్రేయస్సు అని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. అలాగే పుట్టపర్తిలో సాయి సనాతన మాంటో సారి పాఠశాలలో చిన్నారులకు మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి, ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరికీ ఈ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విద్యాశాఖ, ఆరోగ్యశాఖ తరపున ఈ మాత్రలను పాఠశాలలోని విద్యార్థులకు, పాఠశాలకు రాని చిన్నారుల ఆరోగ్యం కోసం ఈ మాత్రలు మింగించడం జరుగుతుందన్నారు. ఈరోజు మాత్రలు మింగనవారు మిగిలిపోయి ఉంటే తిరిగి ఈనెల 18వ తేదీన మాత్రలు వేయించుకోవాలన్నారు. భోజనానికి ముందు, ఆడుకున్న తర్వాత పిల్లలు తమ చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. నులి పురుగులు కడుపులో ఉండటం వల్ల చదువులో శ్రద్ధ తగ్గుతుందని, ఇంకా అనేక అనారోగ్య లక్షణాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ ఎస్ వి కృష్ణారెడ్డి, నులిపురుగుల నివారణ అధికారి డాక్టర్ నివేదిత, డాక్టర్లు ఫణింద్ర, జ్యోత్స్న, సి డి పి ఓ గాయత్రి, సూపర్వైజర్ లక్ష్మన్న, కౌన్సిలర్లు నాగమణి, సరస్వతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మడకశిర : రాష్ట్రంలో ఆరోగ్యానికి ముఖ్య మంత్రి పెద్ద పీట వేస్తున్నారని కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ రాజేశ్వరిశంకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆమె జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సం సందర్భంగా అమరాపురం మండలంలోని ఉప్పార్లపల్లి అంగన్ వాడీ కేంద్రం , ప్రాథమిక పాఠశాలల్లోని చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ నులి పురుగులు, రక్తహీనత నివారణకు ఈ మాత్రలు ఎంతగానో ఉపయోగ పడుతాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ మాత్రలను తప్పని సరిగా వేయాలని కోరారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ వైద్య ఆరోగ్య శాఖలో పెను మార్పులు తీసుకు వచ్చారని తెలిపారు. పేదలకు కూడా వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్య సేవలు అందు తున్నాయని తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ ఇంటి వద్దకే వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఇలా ఎన్నో రకాలుగా ఆధునాతన పద్ధతులను అవలంబిస్తూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు.

అగళి : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్బెండాజెల్ మాత్రలు వంపిణి చేశారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నులిపురుగుల మాత్రలు వేయించుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వైద్యాసిబ్బంది సూచించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్ కేజీబీవీ గుప్తా పాఠశాల లో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు మంగళవారం నులిపురుగుల మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వైద్య సిబ్బంది హాజరై విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు (ఆల్బెండజల్) వేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ నులిపురుగుల మాత్రలు వాడటం వలన పిల్లలకు రక్తహీనత నివారించి పోషకాల గ్రహీతలు మెరుగుపరుస్తుందన్నారు. అదేవిధంగా చదువుపై ఏకాగ్రత రోగ నిరోధక శక్తి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చక్రధారి, కేజీబీవీ ఎస్ ఓ నాగరత్నమ్మ, గుప్తా స్కూల్ హెచ్ఎం రఘురాం, హెల్త్ అసిస్టెంట్ గంగిరెడ్డి, ఏఎన్ఎం సుబ్బలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి లు స్వర్ణలత, లిఖిత, హేమావతి, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీలోని బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు మంగళవారం జిల్లా వైద్యాధికారి కృష్ణారావు మరియు డాక్టర్ జగదీష్ బాబు సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు నులిపురుగుల వలన వచ్చు వ్యాధులు వాటి వలన కలిగే దుష్ఫలితాలు తెలియజేశారు. వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆల్బెండజల్ మాత్రలు వేసుకోవాలని వీటి వలన రక్తహీనత తగ్గించడం పరిసరాలను పరిశుభ్రంగా పెంచుకోవడం అలాగే కాళ్లు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన నులిపురుగులను తగ్గించుకోవచ్చని వారు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ధర్మవరంటౌన్: నులిపురుగుల నివారణే మా లక్ష్యమని స్పెషల్ నోడల్ ఆఫీసర్ రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డి వార్నింగ్ డే ను పురస్కరించుకొని మంగళవారం మండల పరిధిలోని దర్శనమల పరిధిలోగల ఏలుకుంట్ల గ్రామం, నేలకోట తండా, బిల్వంపల్లి ,దర్శనమల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్స్ హైస్కూల్లో జరుగుతున్న డి వార్నింగ్ కార్యక్రమాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నులి పురుగుల వలన కలుగు నష్టాలను వాటికి తగిన సలహాలను ఇవ్వడం జరిగింది అని తెలిపారు. చేతుల పరిశుభ్రత కూడా ప్రతిరోజు చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏలుకుంట్ల పంచాయతీ కార్యదర్శి. చంద్రిక, ఏపీవో.. అనిల్ కుమార్ రెడ్డి, ఏనుగుంట్ల గ్రామ సర్పంచ్ గంగమ్మ, వైద్యాధికారులు పుష్పలత దిలీప్ కుమార్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కళావతి హెల్త్ సూపర్వైజర్లు వెంకట్రాముడు జయకుమారి ఆంజనేయ కామేశ్వరి ఎంఎల్హెచ్పిలు, హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మవరంటౌన్: మండల పరిధిలోని 1502 పాఠశాలలో మంగళవారం నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా వాటికి సంబంధించిన ఆల్బెనాడైజ్ టాబ్లెట్స్ ను పంపిణీ చేయడం జరిగిందని ఎంఈఓ సుధాకర్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని యాజమాన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కూడా ఈ టాబ్లెట్లను పంపిణీ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. రూరల్ పరిధిలో 53 పాఠశాలలు అర్బన్ లో 47 పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలు 52 మొత్తం వెరసి 29,832 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.